సమాజ మేధో కేంద్రాలు.. విశ్వవిద్యాలయాలు

జూలై 13 తరువాయి

- 1921లో ప్రాథమిక విద్య నిర్వహణ బాధ్యతను భారతీయ మంత్రులకు అప్పగించారు.
- దీని కోసం సలహాలను ఇవ్వడానికి CABE ఏర్పాటు చేశారు
- సెంట్రల్ అడ్వైజరీ బోర్డ్ ఆఫ్ ఎడ్యుకేషన్
- ఆర్థిక మాంద్యం కారణంగా 1923లో రద్దు చేశారు
- సర్ ఫిలిప్ హర్టాగ్ సిఫారసులతో 1935 నుంచి CABEను పునరుద్ధరించారు

1944 జాన్ సార్జంట్

- 1939 నుంచి 44 వరకు ఉన్న కాలాన్ని విద్యపై ఎటువంటి కమిటీలను నియమించక పోవడంతో చీకటికాలంగా పిలుస్తారు.
- బ్రిటిష్ ప్రభుత్వానికి విద్యలో సలహాదారుడిగా ఉన్న జాన్ సార్జంట్‌ను భారతదేశంలో సమగ్ర విద్యావిధాన రూపకల్పన కోసం నివేదికను సమర్పించమని CABE సంప్రదించింది
- అందువల్ల దీన్ని CABE నివేదిక, యుద్ధ అనంతర విద్యా అభివృద్ధి పథకం అని పేర్కొన్నారు
- 3-6 సంవత్సరాల పిల్లలకు ఉచితంగా ECCE విద్య ఎర్లీ చైల్డ్
- 6-14 సంవత్సరాలకు వరకు ఉచితంగా నిర్బంధ ప్రాథమిక విద్య
- దీన్ని 40 సంవత్సరాల కాల పరిమితిలోపు సాధించాలి (1984 నాటికి)
- 1951లో బీజీ ఖేర్ కమిటీని ఏర్పాటు చేశారు. వీరు ప్రాథమిక విద్యను 10 సంవత్సరాలోగా అంటే 1960 నాటికి సాధించాలని పేర్కొన్నారు.
- 11-17 సంవత్సరాల వయస్సు వారికి ఉన్నత పాఠశాల స్థాయిలో 2 రకాల కోర్సులు ఉండాలి. అవి
- 1. విద్యాసంబంధ
- 2. సాంకేతిక, వాణిజ్య
- ఇంటర్ ప్రథమ సంవత్సరం ఉన్నత పాఠశాలకు 2వ సంవత్సరం డిగ్రీ కళాశాలకు అనుసంధానించారు
- 10-40 సంవత్సరాల వయస్సు ఉన్న వారికి వయోజన, అక్షరాస్యత వంటి కార్యక్రమాలతో పాటు గ్రంథాలయాలను కూడా స్థాపించాలి.
- శారీరక, మానసిక వికలాంగుల కోసం ప్రత్యేక విద్యా సంస్థలను స్థాపించాలి
- ఉపాధ్యాయులకు సలహా సంఘం
- యూజీసీ - యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలి
- విశ్వవిద్యాలయాల్లో ఉపాధి కల్పనా సంస్థలు ఎంప్లాయ్‌మెంట్ బ్యూరోస్ ఏర్పరచాలి
- విద్యాకృత్యాలన్నీ స్థానిక సంస్థానాల్లోని ప్రభుత్వ మార్గదర్శకత్వంలో కొనసాగాలి
- సార్జంట్ ఉపాధ్యాయ విద్యా అభివృద్ధికి, ఉపాధ్యాయ వేతనాల పెంపుదలకు వారి నిర్ణయాత్మక పనితీరుకు స్పష్టమైన సూచనలను చేసింది. సమయానుకూలంగా బోధనను అభివృద్ధి చేసుకోవడానికి వృత్తి అంతర కార్యక్రమాల భావన వీరిని అనుసరించి రూపుదిద్దుకుంది
- దీన్ని మొదటి విస్తృతమైన విద్యా పథకం అని పిలుస్తారు

డీఎస్సీ ప్రత్యేకం
విద్యాదృక్పథాలు

స్వాతంత్ర్యం అనంతర యుగం

విద్య ఉద్యమ దశలు

- విద్య ఉద్యమ దశలు - 3

1. మొదటి దశ (1905-1910)

- ఈ కాలంలో జాతీయ విద్యా విధానం కోసం ఉద్యమం ఏర్పడింది
- దీనికి నాయకత్వం వహించిన వారు రవీంద్ర నాథ్ ఠాగూర్, శంకర్ దాస్ ఘటర్జీ, నేషనల్ కాలేజ్ మొదటి ప్రిన్సిపల్ అరబిందో ఘోష్

2. రెండో దశ (1911-22)

- ఈ దశలోని ముఖ్య ఉద్యమాలు
- 1. 1917 - చంపారన్
- 2. 1920 - సహాయ నిరాకరణ
- గాంధీ నాయకత్వం వహించారు

3. మూడో దశ (1930-38)

- శాసన ఉల్లంఘన ఉద్యమంతో ప్రారంభం
- 1937లో జాకీర్ హుస్సేన్ ఆల్ ఇండియా నేషనల్ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్‌కు నాయకత్వం వహించగా, మహాత్మా గాంధీ బేసిక్ విద్యను ప్రకటించారు
- ఈ విద్యలో ముఖ్యాంశాలు
- 1. మాతృభాష - దీన్ని సమర్థిస్తూ మహాత్మా గాంధీ నాకే దేశ పాలన అధికారాలు ఉంటే తక్షణం విదేశీ భాషల్లో బోధన నిలిపివేస్తా అని అన్నారు
- 2. శిశుకేంద్రీకృత విద్య
- 3. కృత్యాధార పద్ధతి
- 4. వృత్తులను బోధించాలి
- 1923 -29 వరకు ఉద్యమాలు లేని కారణంగా దాన్ని నిశ్శబ్ద కాలం అంటారు
- 1937-47 వరకు ఉన్న కాలాన్ని ఎ డెకేడ్ ఆఫ్ ప్రొవెన్షియల్ అటానమీ - విద్యపై దశాబ్దపు తిరుగుబాటు కాలం అని పేర్కొంటారు

రాధాకృష్ణ రికమండేషన్స్

- వ్యవసాయ విద్యకు ప్రాధాన్యం
- గ్రామీణ విశ్వవిద్యాలయాలను స్థాపించాలి
- యూనివర్సిటీలో ఉపాధ్యాయ వర్గం కింది విధంగా ఉంటుంది
- 1. ప్రొఫెసర్
- 2. రీడర్
- 3. లెక్చరర్
- ప్రతిభ ఆధారంగా ప్రమోషన్లు ఉంటాయి
- మాతృభాషలోనే బోధించే అవకాశాలు
- పరిశోధన చేసే వారికి విశ్వవిద్యాలయాలు ఆర్థిక సహాయం అందిస్తాయి
- యూనివర్సిటీ ప్రమాణాలు బాగుండాలంటే మాధ్యమిక స్థాయిలో విద్యప్రమాణాలు బాగుండాలి
- తగిన సౌకర్యాలతో మహిళా కళాశాలలను అధికంగా స్థాపించాలి
- ఉన్నత విద్యలో నైతిక విద్యను బోధించాలి
- విశ్వవిద్యాలయాల విద్య ఉమ్మడి జాబితాలో ఉండాలి, యూజీసీని ఏర్పాటు చేయాలి
- వీరి సిఫారసులతో 1953 యూజీసీని ఏర్పాటు చేశారు. 1956లో పార్లమెంటు చట్టం ద్వారా గుర్తింపు కూడా పొందింది.
- అఖిల భారత స్థాయిలో పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు అవకాశం
- యూనివర్సిటీలో చేరే ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి, ప్రతి సంవత్సరం కొనసాగాలి
- విశ్వవిద్యాలయాలు పరీక్షలను మినహాయించి 180 రోజులు పనిచేయాలి
- ఇది మూడు టర్మ్‌లుగా ఉండాలి. ఒక్కొక్క టర్మ్ 11 వారాలు ఉండాలి
- ట్యుటోరియల్ తరగతులను నిర్వహించాలి. వీటిని గ్రంథాలయంలో నిర్వహిస్తే బాగుంటుంది
- 1:6 నిష్పత్తిలో ఈ తరగతులు ఉంటాయి

మూల్యాంకనం

- అబ్జెక్టివ్ తరహా ప్రశ్నలు విద్యార్థులపై అధిక ఒత్తిడి ఉన్న కారణంగా వీటిని రూపొందించేటప్పుడు సాంకేతిక సహాయం తీసుకోవాలి
- 70 శాతం లేదా ఆపైన మార్కులు వస్తే ఫస్ట్ ర్యాంక్ అని, 55-69 శాతం ఉంటే సెకండ్ ర్యాంక్ అని అదే విధంగా 40 శాతం మార్కులు పొందిన వారికి థర్డ్ ర్యాంక్ అని పేర్కొంది.
- గ్రేస్ మార్కుల విధానాన్ని రద్దు చేయాలి.
- వైవా వాయిస్ రద్దుచేసి ప్రొఫెషనల్ పీజీ కోర్సులకు మాత్రమే వీటిని నిర్వహించాలి.
- పరీక్షా విధానం వ్యాసరూప ప్రశ్నల తర్వాత ఆబ్జెక్టివ్ ప్రశ్నలతో కొనసాగించాలని ప్రశ్నల్లో విశ్వసనీయత ఉండాలని పేర్కొన్నారు.
- విద్యార్థి యూనియన్లు రాజకీయ ఆశయాలకు, రాజకీయ కార్యకలాపాలకు దూరంగా ఉండాలి
- అందరు విద్యార్థులు ఎన్‌సీసీలో శిక్షణ పొందాలి
- విశ్వవిద్యాలయాల పరిపాలన యంత్రాంగం చాన్సలర్ (గవర్నర్‌తో సమానం) - సెనెట్ (కోర్టు) - ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ - అకడమిక్ కౌన్సిల్ - స్టాఫ్ - బోర్డ్ ఆఫ్ స్టడీస్ - ఫైనాన్స్ కమిటీ - సెలక్షన్ కమిటీ
- అండర్ గ్రాడ్యుయేట్ (డిగ్రీ కాలేజీ) వసతి కళాశాలల్లో అడ్మిషన్‌లు 300 మించకూడదని, విశ్వవిద్యాలయాల్లో గరిష్ఠంగా 2500 మించి అడ్మిషన్లు ఉండకూడదని సూచించింది.
- వృత్తి విద్యను 5 భాగాలుగా పేర్కొన్నారు
- 1. బిజినెస్
- 2. ఇంజినీరింగ్
- 3. లా
- 4. అగ్రికల్చర్
- 5. మెడిసిన్

విశ్వవిద్యాలయాలపై విద్యా కమిషన్

- స్వాతంత్ర్యం అనంతరం మన దేశంలో ఉన్నత విద్య / విశ్వవిద్యాలయాల విద్యపై CABE ఆధ్వర్యంలో డా. సర్వేపల్లి రాధాకృష్ణ అధ్యక్షుడిగా జాకీర్ హుస్సేన్, లక్ష్మణ స్వామి మొదలియార్‌లు సభ్యులుగా ఈ కమిషన్‌ను ఏర్పాటు చేశారు.
- ఈ కమిషన్ తన మొదటి సమావేశాన్ని 1948, డిసెంబర్ 6న మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆధ్వర్యంలో జరిగింది
- మౌలానా అబుల్ 1948, డిసెంబర్ 13 నుంచి 1949, జూలై 19 వరకు 29 విశ్వవిద్యాలయాలను అధ్యయనం చేశారు

ఈ కమిషన్ కాలం నాటికి ఉన్న విశ్వవిద్యాలయాలు

- 1. 1857 - కలకత్తా బొంబాయి, మద్రాసు
- 2. 1882 - పంజాబ్ యూనివర్సిటీ
- 3. 1916 - బెనారస్ హిందూ యూనివర్సిటీ (బీహెచ్‌యూ)
- పండిట్ మదన్ మోహన్ మాలవ్య కృషితో బీహెచ్‌యూ ఏర్పాటు
- ఆయన్ని మహాత్మాగాంధీ స్వచ్ఛమైన గంగా ప్రవాహం వంటి వాడు అని వ్యాఖ్యానించారు
- 1918లో ఉస్మానియా యూనివర్సిటీ
- 1920లో అలీఘర్ ముస్లిం యూనివర్సిటీ
- 1875లో మహ్మదీన్ ఆంగ్లో ఓరియంటల్ కళాశాలగా ఏర్పాటు చేసి 1920లో పేరు మార్చారు
- 1922 ఢిల్లీ యూనివర్సిటీ
- 1923 నాగపూర్ యూనివర్సిటీ
- 1926 ఆంధ్ర యూనివర్సిటీ
- 1927 ఆగ్రా యూనివర్సిటీ



- 1929 అన్నామలై యూనివర్సిటీ
- విశ్వవిద్యాలయాలు మన సంస్కృతికి నాగరికతకు చిహ్నాలు
- విశ్వవిద్యాలయాలు సమాజ మేధోకేంద్రంగా వెలసిల్లాలి - **నర్వేపల్లి రాధాకృష్ణ**

దుర్గాప్రసాద్
సీనియర్ ఫ్యాకల్టీ,
ఏకేఆర్ స్టడీ సర్కిల్,
వికారాబాద్

విద్య, ఉద్యోగ సమాచారం

ఐఐటీ హైదరాబాద్‌లో..

హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 10
- **పోస్టులు:** మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్) ఇంజినీర్
- **అర్హతలు:** కనీసం 60 శాతం మార్కులతో సంబంధిత బ్రాంచీలో బీఈ/బీటెక్, పని అనుభవం.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** జూలై 31
- **వెబ్‌సైట్:** https://www.iith.ac.in

ఎన్‌పీసీఐఎల్‌లో...

న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 74
- **పోస్టులు:** నర్స్, స్టైఫండరీ అసిస్టెంట్, ఎక్స్‌రే టెక్నీషియన్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 5
- **వెబ్‌సైట్:** https://www.npcil.nic.in

బీబీనగర్ ఎయిమ్స్‌లో..

బీబీనగర్‌లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 68
- **పోస్టులు:** ప్రొఫెసర్, అడిషనల్ ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** ఆగస్టు 17
- **వెబ్‌సైట్:** https://aiimsbibinagar.edu.in

ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- జనరల్ ఎస్సే, గ్రూప్-1 ప్రత్యేకం, డీఎస్సీ ఎస్‌జీటీ ప్రాక్టీస్ టెస్ట్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

లోక్‌సభ ఎన్నికల్లో ఎంత మంది మహిళలు గెలుపొందారు?

1. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి సరైనవి ఏవి?
ఎ. 18వ లోక్‌సభకు ఎన్నికలు జరిగాయి
బి. లోక్‌సభతో పాటు ఏపీ, ఒడిశా, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి.
సి. లోక్‌సభ 543 స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు
డి. లోక్‌సభలో 41 రాజకీయ పార్టీలకు ప్రాతినిధ్యం కలదు
ఎ. 1, 2 బి. 1, 3
సి. 1, 2, 3, 4 డి. 1, 2, 3

2. ప్రపంచ జనాభా దినోత్సవం 2024 ఇతివృత్తం?
1. ఎవ్వరిని వదలిపెట్టకుండా ఉండటానికి ప్రతి ఒక్కరిని లెక్కించండి
2. మహిళలు, బాలికల ఆరోగ్యం, హక్కులను కాపాడండి
3. లింగ సమానత్వం, పునరుత్పత్తి ఆరోగ్యం
4. కుటుంబ నియంత్రణ అనేది మానవ హక్కు
ఎ. 1 బి. 2 సి. 3 డి. 4

3. కేంద్ర మంత్రి మండలికి సంబంధించి సరైనవి ఏవి?
1. కేంద్ర మంత్రిమండలిలో ప్రధానమంత్రితో సహా 72 మంది మంత్రులు కలరు.(మొత్తం 81 మంది మంత్రులకు అవకాశం కలదు)
2. కేంద్ర మంత్రి మండలిలో ఏడుగురు మహిళలే ఉన్నారు
3. మంత్రిమండలిలో 24 రాష్ట్రాలకు మాత్రమే ప్రాతినిధ్యం కలదు
4. 11 ఎన్డీయే భాగస్వామ్య పక్షాలకు మాత్రమే మంత్రి వర్గంలో ప్రాతినిధ్యం కలదు
a. 1, 2 b. 1, 3
c. 1, 2 , 3, 4 d.1, 2 , 3

4. కింది వాక్యాల్లో సరైనవి ఏవి?
ఎ. పీఎం కిసాన్ నిధి అనేది మినహాయింపులకు లోబడి ఉన్న రైతుల ఆర్థిక అవసరాలకు తీర్చిదిద్దడానికి ఉద్దేశించిన పథకం
బి. 2018, డిసెంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చింది
సి. అర్హులైన రైతులకు ఏటా మూడు విడతల్లో రూ. 2 వేల చొప్పున మొత్తం రూ. 6 వేల పెట్టుబడి సాయంగా ఇస్తుంది
డి. పైవన్నీ

5. కింది వాక్యాల్లో సరైనవి ఏవి?
ఎ. మూడోసారి ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టగానే నరేంద్రమోదీ పీఎం కిసాన్ నిధిపై తొలి సంతకం చేశారు
బి. 17వ విడత నిధులను విడుదల చేయడం వల్ల 9.3 కోట్ల మంది రైతులు లబ్ధి పొందారు.
సి. ఒక్కొక్కరికి రూ.2,000ల చొప్పున మొత్తం రూ.20 వేల కోట్ల నిధులను విడుదల చేశారు
డి. పైవన్నీ

6. కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ. కేంద్ర మంత్రిమండలిలో అతిపెద్ద వయస్కుడు హిందుస్థానీ అవామీ మోర్చా వ్యవస్థాపక అధ్యక్షుడు జీతన్ రామ్ మాంఝీ (79)
బి. కేంద్ర మంత్రి మండలిలో అతి పిన్న వయస్కుడు కింజారపు రామ్మోహన్ నాయుడు (తెదేపా)
సి. ఇద్దరు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన నీత్‌సింగ్ బిట్టూ, జార్జి కురియన్ ఏ సభలో సభ్యులు కారు
డి. పైవన్నీ

7. ఇటీవల లోక్‌సభ ఎన్నికల్లో ఎంత మంది మహిళలు గెలుపొందారు?
ఎ. 67 బి. 74 సి. 76 డి. 78

8. భారత ఎన్నికల సంఘానికి సంబంధించి సరైనవి?
ఎ. భారత ఎన్నికల సంఘం ఆర్టికల్ 324 ప్రకారం ఏర్పాటు చేశారు
బి. భారత ఎన్నికల సంఘం మొదటి ప్రధాన ఎన్నికల కమిషనర్ సుకుమార్ సేన్
సి. ప్రస్తుత భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్
డి. పైవన్నీ

9. నార్వే చెస్ టోర్నమెంట్ 2024ను 17.5 పాయింట్లతో ఎవరు గెలుచుకున్నారు?
ఎ. ఆర్. ప్రజ్ఞానంద బి. మాగ్నస్ కార్ల్‌సెన్
సి. ఫాబియానో కరువానా డి. గుకేష్ డి

10. ప్రతి సంవత్సరం 'ప్రపంచ శరణార్థుల దినంగా' ఏ రోజున నిర్వహిస్తారు?
ఎ. జూన్ 19 బి. జూన్ 20
సి. జూన్ 21 డి. జూన్ 22

11. ఇటీవల ఈక్వెస్ట్రియన్‌లో త్రీ స్టార్ గ్రాండ్‌ప్రిక్స్ ఈవెంట్‌ను గెలుచుకున్న మొదటి భారతీయుడు ఎవరు?
ఎ. రోష్ని శర్మ బి. శ్రుతి వోరా
సి. అలీసా అబ్దుల్లా డి. కళ్యాణ్ పోటేకర్

12. తీస్తా నది ఏ నదికి ఉపనది?
ఎ. గంగానది బి. బ్రహ్మపుత్ర
సి. కోసి డి. సింధూనది

13. ఏఐ ద్వారా రోడ్డు భద్రతను పెంపొందించేందుకు నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఎఐ)తో ఇటీవల ఏ ఇన్‌స్టిట్యూట్ ఎంఓయూపై సంతకం చేసింది?
ఎ. ఐఐటీ కాన్పూర్ బి. ఐఐటీ ఢిల్లీ
సి. ఐఐటీ అహ్మదాబాద్ డి. ఐఐటీ బొంబాయి

14. కేంద్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు బ్రిటన్‌లోని అక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఏ విగ్రహాన్ని భారత్‌కు తిరిగి ఇచ్చింది?
ఎ. స్వామీజీ తిరుమంకై ఆళ్వార్
బి. నటరాజ విగ్రహం
సి. రామానుజా చార్యులు
డి. పద్మనాభ స్వామి

15. కింది వాక్యాల్లో సరైనవి ఏవి?
ఎ. ఒడిశా 15వ ముఖ్యమంత్రిగా గిరిజన నేత మోహన్ చరణ్ మాఝీ జూన్ 11న ప్రమాణ స్వీకారం చేశారు
బి. ముఖ్యమంత్రిగా మోహన్ చరణ మాఝీ 'కియోంఝర్' శాసనసభ నియోజకవర్గం నుంచి గెలిచారు
సి. ఒడిశా గిరిజన ముఖ్యమంత్రులుగా గతంలో హేమానంద బిశ్వాల్, గిరిధర్ గొమాంగో పనిచేశారు
డి. పైవన్నీ సరైనవే

16. కింది వాటిలో సరైన జత ఏది?
ఎ. మెక్సికో అధ్యక్షురాలు- క్లాడియా షేన్‌బామ్
బి. ఐస్‌లాండ్ అధ్యక్షురాలు- హల్లాధామస్ డాటర్
సి. ఇరాన్ అధ్యక్షుడు-మసూద్ పెజిష్కియాన్
డి. జర్మనీ ఛాన్స్‌లర్- ఒలఫ్ షోల్జ్
ఎ. 1, 2 బి. 1,3
సి. 1, 2, 3 డి. 1, 2, 3, 4

17. కింది వాటిలో సరికాని జతను గుర్తించండి?
ఎ. నరేంద్ర మోదీ- వారణాసి
బి. రాజ్‌నాథ్‌సింగ్- లఖ్‌నవూ
సి. కిశోర్‌లాల్- అమేథి
డి. రాహుల్ గాంధీ-వడోదర
ఎ. 1 బి. 2 సి. 3 డి. 4

18. కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ. అరుణాచల్ ప్రదేశ్‌లో మొత్తం అసెంబ్లీ స్థానాలు 60
బి. అరుణాచల్ ప్రదేశ్‌కు 9వ ముఖ్యమంత్రిగా పెమాఖండు వరుసగా మూడోసారి ప్రమాణస్వీకారం చేశారు

డీఎస్సీ ప్రత్యేకం
కరెంట్ అఫైర్స్(జూన్)

19. కింది వాటిలో సరైనవి?
ఎ. సిక్కింలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 32
బి. సిక్కింలో శాసన సభ ఎన్నికల్లో సిక్కిం క్రాంతికారి మోర్చా (ఎస్‌కేఎం) 31 సీట్లు సాధించింది
సి. సిక్కింకు 14వ ముఖ్యమంత్రిగా, వరుసగా రెండోసారి ప్రేమ్‌సింగ్ తమాంగ్ ప్రమాణ స్వీకారం చేశారు
డి. సిక్కిం గవర్నర్ లక్ష్మణ్ ఆచార్య
ఎ. 1, 2 బి. 1, 3
సి. 1, 2, 3 డి. 1, 2, 3, 4

20. జీ7 శిఖరాగ్ర సదస్సుకు సంబంధించి సరైనవి?
ఎ. జీ7 1975, నవంబర్ 15న మొదటి సమావేశం జరిగింది
బి. 50వ జీ7 దేశాల వార్షిక శిఖరాగ్ర సదస్సు ఇటలీలో అపులియా ప్రాంతంలోని బోర్గో ఇగ్నాజియా రిసార్ట్‌లో నిర్వహించారు
సి. 50వ జీ7 దేశాల వార్షిక శిఖరాగ్ర సదస్సు ఇటలీలో 2024, జూన్ 13-15 తేదీల్లో జరిగింది
డి. జీ7లో కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, యూఎస్ఏ, ఈయూ సభ్య దేశాలుగా ఉన్నాయి
ఎ. 1, 2 బి. 1, 3
సి. 1, 2, 3 డి. 1, 2, 3, 4

21. నరేంద్రమోదీ మూడోసారి ప్రధానిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత తొలిసారి ఏ దేశంలో పర్యటించారు?
ఎ. నేపాల్ బి. ఇటలీ
సి. రష్యా డి. ఆస్ట్రేలియా

22. కింది వాక్యాల్లో సరైనవి ఏవి?
ఎ. 9వ టీ20 పురుషుల ప్రపంచ కప్‌ను అమెరికా-వెస్టిండీస్‌లు సంయుక్తంగా నిర్వహించాయి
బి. దక్షిణాఫ్రికాను 7 పరుగుల తేడాతో ఓడించి టీ20 ప్రపంచ కప్‌ను రోహిత్‌శర్మ నేతృత్వంలో భారత్ గెలుచుకుంది
సి. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా విరాట్ కోహ్లీ ఎంపికయ్యాడు
డి. పైవన్నీ

23. ఎన్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ ఎవరు?
ఎ. దినేష్ ప్రసాద్ సక్లాని బి. రాఘవన్
సి. సుమిత్ర సౌజన్య డి. శంకరన్

24. ఇటీవల పాలస్తీనాను స్వతంత్ర దేశంగా గుర్తించినట్లు ప్రకటించిన మూడు ఐరోపా దేశాల్లో లేనిది?
ఎ. నార్వే బి. ఐర్లాండ్
సి. స్పెయిన్ డి. స్వీడన్

25. ఇటీవల టో లాం ఏ దేశానికి అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు?
ఎ. వియత్నాం బి. ఫిలిప్పీన్
సి. దక్షిణ కొరియా డి. హాంకాంగ్

26. కేంద్ర ప్రభుత్వం 1965లో ఏ కమిటీ సూచనల ప్రకారం వ్యవసాయ ధరల కమిషన్‌ను ఏర్పాటు చేసింది?
ఎ. ఝా కమిటీ బి. రంగరాజన్ కమిటీ
సి. సక్సేనా కమిటీ డి. మల్హోత్ర కమిటీ

27. కింది వాటిలో సరైనవి ఏవి?
ఎ. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ వ్యయాలు, ధరల కమిషన్ సిఫారసుల మేరకు 2024-25 ఖరీఫ్ సీజన్‌కు 14 పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించింది
బి. వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.117 పెంచింది
సి. అత్యధికంగా వలిశల (గడ్డి నువ్వులు-నైగర్ సీడ్)కు ధర రూ.983 పెంచింది
డి. ఈ పెంపుతో గత సీజన్ కంటే ఈసారి రూ.35,000 కోట్ల అదనపు భారం ఖజానాపై పడుతుంది
ఎ. 1, 2 బి. 1, 3
సి. 1, 2, 3 డి. 1, 2, 3, 4

28. కింది వాక్యాల్లో సరైనవి ఏవి?
ఎ. ఫ్రాన్స్‌లో కేన్స్ వేదికగా 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ జరిగింది
బి. ఉత్తమ లఘు చిత్రంగా భారత్‌కు చెందిన చిదానంద తెరకెక్కించిన 'సన్ ఫ్లవర్స్ వర్ ద ఫస్ట్ వన్స్ టు నో' మొదటి బహుమతి గెలుచుకుంది
సి. బల్గేరియన్ దర్శకుడు కాన్‌స్టాంటిన్ బోజనోవ్ తెరకెక్కించిన 'ది షేమ్‌లెస్' చిత్రంలో నటించిన భారతీయ నటి అనసూయ సేన్‌గుప్తా ఉత్తమ నటిగా అవార్డును అందుకున్నారు
డి. పైవన్నీ

29. దేశంలో తొలిసారి ప్రపంచ వరి శిఖరాగ్ర సదస్సు ఎక్కడ జరిగింది?
ఎ. హైదరాబాద్ బి. ముంబై
సి. కోల్‌కతా డి. ఢిల్లీ

30. వరి ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
ఎ. మధ్యప్రదేశ్ బి. కర్ణాటక
సి. తమిళనాడు డి. తెలంగాణ

31. రైతు భరోసా పథకంపై అధ్యయనం కోసం ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్ ఎవరు?
ఎ. మల్లు భట్టి విక్రమార్క
బి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
సి. కోదండరాం డి. ఉత్తమ్ కుమార్ రెడ్డి

32. తెలంగాణలో సప్తగుండాల జలపాతం ఎక్కడ ఉంది?
ఎ. నాగర్‌కర్నూల్ బి. కామారెడ్డి
సి. జగిత్యాల డి. కుమ్రంభీం

33. మామిడి పండ్లను అత్యధికంగా ఉత్పత్తి చేసే దేశం?
ఎ. చైనా బి. మెక్సికో
సి. ఇండియా డి. బ్రెజిల్

34. భారతదేశం నుంచి అత్యధికంగా ఎండు మిరపకాయలను దిగుమతి చేసుకునే దేశం?
ఎ. చైనా బి. ఫ్రాన్స్
సి. అమెరికా డి. బ్రెజిల్

35. వాయు కాలుష్యాన్ని పరిష్కరించడానికి ప్రపంచ బ్యాంకు నిధులతో రూ. 10,000 కోట్ల ప్రాజెక్టును ఇటీవల ఏ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది?
ఎ. గుజరాత్ బి. మధ్యప్రదేశ్
సి. హర్యానా డి. ఉత్తరప్రదేశ్

సమాధానాలు

1. సి	2. ఎ	3. సి	4. డి	5. డి
6. డి	7. బి	8. డి	9. బి	10. బి
11. బి	12. బి	13. బి	14. ఎ	15. డి
16. డి	17. డి	18. డి	19. డి	20. డి
21. బి	22. డి	23. ఎ	24. డి	25. ఎ
26. ఎ	27. డి	28. డి	29. ఎ	30. డి
31. ఎ	32. డి	33. సి	34. ఎ	35. సి

అనంతారపు కృష్ణయ్య,
డైరెక్టర్,
శ్రీసాయి కోచింగ్ సెంటర్,
కోదాడ,
9948750605